


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# నారబట్టలు

**మూలవాక్యము:–** ప్రక 18:16

అయ్యో, అయ్యో, సన్నపు నార బట్టలను ధూమ్రరక్తవర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను, రత్నములతోను, ముత్యములతోను అలంకరింపబడిన మహా పట్టణమా, యింత ఐశ్వర్యము ఒక్క గడియలోనే పాడైపోయెనే అని చెప్పుకొనుచు, దాని బాధను చూచి భయక్రాంతులై దూరముగా నిలుచుందురు.

మనం ధరించే బట్టలను బట్టి మనకి విలువ ఉంటుంది. మనము ఏదైన ఫంక్షన్‌కి వెళ్లాలంటే మన దగ్గర ఉన్న వాటిలో విలువైన బట్టలను ధరించి వెళ్తాము. ఎందుకంటే వాటిని చూచి మనలను గౌవరవిస్తారు కాబట్టి స్కూల్ గాని, కాలేజ్ గాని వెళ్లి గమనిస్తే అక్కడ అందరు ఒకే రకమైన బట్టలు ధరించడం మనము చూస్తాము.కారణం ఏమిటి అంటే అందరు సమానం అనే భావన కల్పించడం కోసం ఆలాగుననే మన బట్టల విషయంలో దేవుడు శ్రద్ధ తీసుకున్నాడు. మరి ప్రత్యేకించి నార బట్టలు ధరించడం విషయంలో చాలా ప్రత్యేకమైన ప్రాముఖ్యతను దాచి ఉంచినాడు. లేఖనాలని బాగా పరిశీలిస్తే మనకు బాగా తేట తెల్లమవుతుంది.

### ❖ నారబట్టలు దేనికి సాదృశ్యము:–

**1. అవి పరిశుద్ధుల నీతి క్రియలు:–** ప్రక 19:8

మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను; అవి పరిశుద్ధుల నీతి క్రియలు.

### ❖ నారబట్టలు ఎవరు ధరిస్తారు:–

**1. యాజకులు:–** లేవి 6:10

యాజకుడు తన సన్ననార నిలువుటంగీని తొడుగుకొని తన మానమునకు తన నారలాగును తొడుగుకొని బలిపీఠముమీద అగ్ని దహించు దహనబలి ద్రవ్యపు బూడిదెను ఎత్తి బలిపీఠము నొద్ద దానిని పోసి

**యాజకుడు యెహోవాకు బలి అర్పించువాడు. ఖచ్చితంగా నారబట్టలు ధరించాలి.**

**2. దేవుని సన్నిధిలో నాట్యమాడేవారు:–** 2సమూ 6:14

దావీదు నారతో నేయబడిన ఏఫోదును ధరించిన వాడై శక్తి కొలది యెహోవా సన్నిధిని నాట్యమాడుచుండెను.

**దావీదు రాజ వస్త్రాలు ధరించి నాట్యము చేయలేదు. రాజ వస్త్రములలో లేని శక్తి నారబట్టలలో ఉంటుంది అని మనము గ్రహించాలి.**

**3. గుణవతియైన భార్య :–** సామె 31:22

ఆమె పరుపులను సిద్ధపరచుకొనును ఆమె బట్టలు సన్నని నారబట్టలు రక్త వర్ణపు వస్త్రములు.

**ఈ రోజుల్లో స్త్రీల వస్త్రధారణ మరి దయనీయ స్థితికి వెళ్తుంది.అసభ్యకరమైన వస్త్రధారణ స్థితికి వెళ్తుంది. భర్తకి మాత్రమే**

**చూపించవలసిన తన దేహన్ని నడివీధులలోఅందరి యెదుట ప్రదర్శిస్తున్నారు. కాని గుణవతియైన భార్య, భర్తను సంతోషపెట్టె భార్య ముత్యము కంటె విలువైన భార్య నారబట్టలు ధరిస్తుంది అని లేఖనాలు సెలవిస్తున్నాయి.**

**4. ధనవంతులు:- లూకా 16:19**

ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్టలను సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతి దినము బహుగా సుఖపడుచుండువాడు.

**నారబట్టలు మనకు సమాజంలో ఉన్నత స్థితిని తీసుకువస్తాయి.**

**5. ఘనపరచబడేవారు:- ఆది 41:42**

మరియు ఫరో తన చేతి నున్న తన ఉంగరము తీసి యోసేపు చేతిని పెట్టి, సన్నపు నారబట్టలు అతనికి తొడిగించి, అతని మెడకు బంగారు గొలుసు వేసి

**రాజు యోసేపు ఘనపరచే విధానములో సన్నపు నారబట్టలు తొడిగించినాడు.**

**6. యేసు క్రీస్తు వారు పరలోకంలో:- దాని 10:5**

నేను కన్నులెత్తి చూడగా, నారబట్టలు ధరించుకొన్న యొకడు కనబడెను, అతడు నడుమున మేలిమి బంగారు నడికట్టు కట్టుకొనియుండెను.

**పరలోకంలో సాక్ష్యాత్తు యేసు క్రీస్తు వారు నార బట్టలు ధరించినట్టుగా దానియేలు దర్శనమందు మనము గమనించవచ్చు.**

**7. పరిశుద్ధుల శవములకు(దేహములకు):- మత్త 27:59**

యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నార బట్టతో చుట్టి

**సిలువ మీద నుండి దింపిన తరువాత అరిమతయి యోసేపు క్రీస్తు దేహమును నారబట్టలతో చుట్టడము మనము గమనించవచ్చు.**

**8. నారబట్టల సాక్ష్యము:- లూకా 24:12**

అయితే పేతురు లేచి, సమాధి యొద్దకు పరుగెత్తికొని పోయి వంగిచూడగా, నారబట్టలు మాత్రము విడిగా కనబడెను. అతడు జరిగిన దానిని గూర్చి అశ్చర్యపడుచు ఇంటికి వెళ్లెను.

**పేతురు సమాధి యొద్దకు వచ్చి చూచినప్పుడు ఆయన పునరుత్థానుడైనాడు అనుటకు సాక్ష్యంగా నారబట్టలను ఉంచినాడు**

**హెచ్చరిక:-**

నారబట్టలు ధరిస్తే సరిపోదు వాటిలో మన నీతి క్రియలు కనబడాలి:- మార్కు 14:50-52

అప్పుడు వారందరు ఆయనను విడిచి పారిపోయిరి. తన దిగంబర శరీరము మీద నార బట్ట వేసికొనియున్న యొక పడుచువాడు ఆయన వెంట వెళ్లుచుండగా, వారతనిని పట్టుకొనిరి. అతడు నార బట్ట విడిచి దిగంబరుడై పారిపోయెను.

యేసు క్రీస్తు వారు సిలువ ప్రయాణంలో పాలిభాగస్థుడు అయ్యే కృపను ఆ పడుచువాడు పోగొట్టుకున్నాడు. నారబట్టలు ధరించిన వాడైనప్పటికి వాడిలో నీతి లేనందున పరీక్ష సమయములో దిగంబరుడైపోయినాడు.

ప్రియ సహోదరుడా - సహోదరి మొదట నీవు నారబట్టలు ధరించుకున్నావా? ధరించిన నీవు పరీక్షలో దిగంబరుడిగా మారిపోతున్నావా?